# సురాజ్యం

## ఉద్యమ పత్రిక

**2**

2012 సెప్టెంబర్ 1-15

# పట్టణాలలో సురాజ్య రౌండ్‌టేబుల్స్



విశాఖపట్టణం




హయత్‌నగర్



శేరిలింగంపల్లి



తెనాలి



చిలకలూరిపేట

# పట్టణాలలో సురాజ్య ఉద్యమం

## - కొన్ని తక్షణ కర్తవ్యాలు

***రాష్ట్ర సురాజ్య ఉద్యమ కమిటీ కన్వీనర్ డా॥ జయప్రకాష్ నారాయణ్ పట్టణాలలో సురాజ్య ఉద్యమానికి సంబంధించి చేపట్టవలసిన తక్షణ కర్తవ్యాలను ప్రకటించారు. సురాజ్య ఉద్యమ కమిటీలు ఈ కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా కోరుతున్నాం.***

సురాజ్యఉద్యమం రాష్ట్రవ్యాపితంగా పట్టణస్థాయి రౌండ్‌టేబుల్‌తో, కళాశాల విద్యార్థుల చర్చలరూపంలో విస్తృతంగా సాగుతున్నది. అన్ని తరగతుల ప్రముఖుల్ని, సంస్థల్ని ఈ ఉద్యమం విశేషంగా ఆకట్టుకుంటున్నది. దీనిని రెట్టించిన ఉత్సాహంతో పట్టుదలతో కొనసాగించాలి.

**ఈ కింది తక్షణ కార్యక్రమాలు నిర్వహించండి**

### 1. రౌండ్‌టేబుల్స్

ఎ) రౌండ్‌టేబుల్స్ జరిగే ప్రతిచోటా విధిగా సురాజ్యఉద్యమ కమిటీలు ఏర్పడాలి. అందరికీ ఆమోదయోగ్యమైన ఒక అధ్యక్షుణ్ణి, నిత్య కార్యకలాపాలను సమన్వయం చేసే ఒక కన్వీనరు, జమాఖర్చులు నిర్వహించే ఒక కోశాధికారిని ఎంపిక చేసుకోవాలి. ఆసక్తి గల అన్ని సంస్థల ప్రతినిధుల్ని ప్రత్యేకించి విద్యాసంస్థల ప్రతినిధుల్ని, పురప్రముఖుల్ని, ఈ సురాజ్యకమిటీలో సభ్యుల్ని చెయ్యాలి. సురాజ్య ఉద్యమం అందరి ఉద్యమంగా ఈ కమిటీల ఏర్పాటు జరగాలి.

బి) ఇంకా రౌండ్‌టేబుల్ సమావేశాలు జరగని చోట్ల సెప్టెంబర్ 30లోగా వాటిని పూర్తిచెయ్యాలి.

సి) పట్టణ సురాజ్య ఉద్యమ కమిటీ సభ్యుల వివరాలు నమోదు చేసి ఒక కాపీని రాష్ట్ర కార్యాలయానికి పంపించాలి.

### 2. విద్యాసంస్థలు - స్వచ్ఛంద సంస్థలలో చర్చాగోష్టులు

పట్టణ సురాజ్య ఉద్యమకమిటీ చొరవతీసుకుని అన్ని విద్యాసంస్థలలో, లయన్స్, రోటరీ, బార్, ఐ.యం.ఎ. రిటైర్డ్ ఉద్యోగులు, ఇతర ప్రజాసంఘాలలో సురాజ్య ఉద్యమ చర్చావేదికలు నిర్వహింపజెయ్యాలి. సురాజ్యఉద్యమ కమిటీ సభ్యులు వాటిలో పాల్గొనాలి.

### 3) వలంటీర్ల నమోదు - శిక్షణ

ప్రతి సమావేశంలో, చర్చాగోష్టిలో విధిగా వలంటీర్ల కోసం ప్రత్యేక విజ్ఞప్తి చెయ్యాలి. విద్యాసంస్థలతో సహా అన్ని సంస్థల నుండి ఎంతో కొంత సమయాన్ని ఇచ్చే వారందరినీ వలంటీర్లుగా నమోదు చేసుకోవాలి. వారి వివరాలను అక్కడికక్కడే సేకరించుకోవాలి. పట్టణంలో 40-50 మంది వలంటీర్లు నమోదు కాగానే వారికి ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించితీరాలి. ఇదే భవిష్యత్ ఉద్యమానికి కీలకం.

### 4. అక్టోబరు 1 - విద్యార్థులతో ప్రతిజ్ఞ

అక్టోబరు 1న అన్ని విద్యాసంస్థలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, జాతీయగీతాలాపన చేయించాలి.

### 5) అక్టోబరు 2 - సామూహిక సత్యాగ్రహం

సురాజ్యఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి పట్టణంలో అక్టోబరు 2 - గాంధీ జయంతి పురస్కరించుకుని పెద్ద ఎత్తున సామూహిక సత్యాగ్రహ కార్యక్రమాన్ని నిర్వహించాలి. అందరూ పాల్గొనడానికి, పట్టణం మీద ప్రభావం కలిగించడానికి, తగిన ప్రదేశాన్ని ఎంచుకుని, షామియానాలు కుర్చీలు ఏర్పాటు చేసుకుని వందలాది మందితో జరిగేలా చూడండి. నాలుగైదు గంటలపాటు జరిగేలా, ప్రముఖులంతా మాట్లాడడానికి వీలుగా ఏర్పాట్లు చెయ్యండి - అన్ని పార్టీల ప్రతినిధుల్ని ఆహ్వానించండి.

### 6) భవిష్యత్ కార్యక్రమాలు

సురాజ్యఉద్యమ రాష్ట్ర కమిటీ త్వరలోనే సమావేశమై అక్టోబర్ 2 తర్వాత నిర్వహించాల్సిన కార్యకలాపాలను రూపొందించుకుని మీకు తెలియజేస్తుంది. ■

# ప్రజా చైతన్యంతోనే పాలనలో అవినీతి అంతం

## స్వతంత్ర సమరయోధులు చెన్నమనేని రాజేశ్వరరావు



### హయత్‌నగర్

ప్రజల్లో చైతన్యం వచ్చినపుడే పాలనలో అవినీతిని నిర్మూలించడం సాధ్యమవుతుందని స్వతంత్ర్య సమర యోధుడు చెన్నమనేని రాజేశ్వర రావు, ఎమ్మెల్యే, సుధీర్ రెడ్డి అన్నారు. లోక్‌సత్తా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురాజ్య ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 9న హయత్‌నగర్‌లోని స్వామిశంకర్ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలకు ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తూ వారు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధి సాధిస్తారని, ఎన్నికల సమయంలో ఓటర్లు డబ్బులు, మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, ఓటు వేయడం ద్వారా ఎన్నుకుంటే... ప్రజాప్రతినిధులను అనంతరం ప్రశ్నించడానికి వీలుంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిర్మూలనలో భాగంగా జవాబుదారీతనాన్ని పెంపొందిండానికి సిటిజన్ చార్ట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అవినీతికి పాల్పడిన అధికారుల నుంచి సదరుసొత్తును రికవరీ చేయడం ద్వారా వారిలో మార్పును తీసుకురావాలని సూచించారు. సురాజ్య ఉద్యమ ఆర్గనైజర్లు నక్క సంజీవ్ కుమార్, కె. కృష్ణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి జి. రాజారెడ్డి, లోక్‌సత్తా కార్యదర్శి యస్. మనోరమ, గ్రేటర్ అధ్యక్షులు సత్యనారాయణ, ఎల్‌బీనగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆకుల రమేష్‌గౌడ్, వర్కింగ్ కమిటీ సభ్యులు నందిపేట రవీందర్, శుభోదయ కాలనీ అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్ రాదు, నాయకులు నక్క రవీందర్ గౌడ్, దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త వ్యవస్థలతోనే సరికొత్త జీవనం

## లోక్‌సత్తా నాయకులు కటారి శ్రీనివాసరావు




### ఉప్పల్‌లో రౌండ్‌టేబుల్

సురాజ్య ఉద్యమం ద్వారా కొత్త వ్యవస్థలతో సరికొత్త జీవనాన్ని సాధించుకోవాలని లోక్‌సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటారి శ్రీనివాసరావు అన్నారు. సాయంత్రం ఆరుల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో లోక్‌సత్తా ఆధ్వర్యంలో సుపరిపాలన కోసం సురాజ్య ఉద్యమం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో శ్రీనివాసరా ప్రసంగిస్తూ తొలుత కలుషితమైన రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయాలన్నారు. ఇందు కోసం ప్రజా ఉద్యమం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు మనోరమ, గజాననీ, గ్రేటర్ అధ్యక్షులు, ఎం.సత్యనారాయణ, రవీందర్, వెంకటేశ్వర్లు నాయకులు ఎ.పార్ధసారధిరావు, కె.జగన్, కె.నాగరాజు, బి.శివరామక్రిష్ణ, పి.శరత్‌చంద్ర పాల్గొన్నారు.

# యువతతోనే అవినీతిరహిత సమాజం

## HMTV CEO కె. రామ చంద్రమూర్తి



ప్రపంచంలో అత్యంత ప్రతిభావంత శక్తి ఉన్న భారత యువతకు దిశా నిర్దేశం చేయగలిగితే అవినీతి రహిత సమాజాన్ని స్థాపించవచ్చునని **HMTV CEO** కె.రామ చంద్రమూర్తి అన్నారు. సురాజ్య ఉద్యమం ఆధ్వర్యంలో స్థానిక కవిరాజు పార్కులో సాయంత్రం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. లోక్‌సత్తా రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జె.ఐ.రామ్మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామచంద్ర మూర్తి మాట్లాడుతూ దేశంలోని కిందిస్థాయి ప్రజల్లో చట్టాలు హక్కుల గురించి అవగాహన లేదన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలపై ప్రజల పక్షాన నిలిచే మీడియా నిఘా పరిధి పెంచాలన్నారు. మాజీ ఎం.పి.సోలిపేట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలకు అధికార వికేంద్రీకరణ చేయాలన్నారు. పంచాయతీలు, పట్టణాలకు వారి హక్కుల మేరకు బదలాయింపులు జరగాలన్నారు. తణుకు డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ మనోరమ మాట్లాడుతూ దేశంలో పేదరికం పోవాలంటే కావాల్సింది రాయితీలు కాదన్నారు. సుపరిపాలన కోసం సురాజ్య ఉద్యమాన్ని అందరూ ముందుకు తీసుకెళ్లాలన్నారు.

**తెనాలిలో రౌండ్‌టేబుల్**

కార్యక్రమంలో డాక్టర్ కొత్త శివరామకృష్ణ ప్రసాద్, పి.దక్షిణామూర్తి, ముత్తేవి రవీంద్రనాథ్, దర్శి శివకోటేశ్వరరావు, పోలేశ్వరరావు, కొత్తమాసు తులసీదాస్, ప్రియబాంధవి, రాజశ్రీ, రంగయ్య మాట్లాడారు.

# స్వాహారాజ్యాన్ని సురాజ్యంగా మార్చుదాం

**పత్తికొండ రౌండ్‌టేబుల్**

దశాబ్దాలుగా దేశనాయకులు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 'స్వరాజ్యం' స్వాహా రాజ్యంగా మారిందని, దాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒకరికి ఉందని సురాజ్య ఉద్యమం జిల్లా గౌరవాధ్యక్షులు బీఎన్ చెట్టి అన్నారు. సురాజ్య ఉద్యమంలో భాగంగా లోక్‌సత్తా ఆధ్వర్యంలో పత్తికొండ కన్యకాపరమేశ్వరీ కల్యాణ మంటపంలో జరిగిన అఖిల పక్ష నాయకులు, ప్రజా సంఘాల సదస్సుకు ఆయన ముఖ్యతిథిగా హాజరయ్యారు. లోక్‌సత్తా నియోజకవర్గ బాధ్యుడు ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయాన్ని కొందరు నాయకులు వ్యాపారంగా మార్చి అంతులేని దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. పార్టీలు కొందరి వ్యక్తుల, కుటుంబాల సొంత ఆస్తిగా మారాయన్నారు. లోక్‌సత్తా రాష్ట్ర నాయకులు బందారురామ్మోహన్‌రావు, ఓంకారయ్య తదితరులు మాట్లాడారు. ఈ సదస్సుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు గురుదాసు, రంగారెడ్డి, తిరుపాలు, అశోక్‌కుమార్, సురేంద్రకుమార్, హనుమంత నాయుడు, న్యాయవాది ఈరన్న, లోక్‌సత్తా, యువసత్తా నాయకులు అల్లాబకాష్, రామమోహన్, మధు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రభుత్వాలతోనే ప్రజలకు మంచి వసతులు

## మాజీ ఎంపి సోలిపేట రామచంద్రారెడ్డి

సురాజ్య ఉద్యమ రౌండ్‌టేబుల్ వినుకొండ ఎన్ఎస్‌పి గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జె. ఐరామమూర్తి అధ్యక్షత వహించారు. సురాజ్య ఉద్యమ నిర్వాహకుడు పాలపర్తి నరేష్ బాబు సభా పరిచయం చేశారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ఎస్. మనోరమ మాట్లాడుతూ దేశ భవిష్యత్ నిర్దేశించే పౌరులు పాఠశాల తరగతి గదిలో రూపుదిద్దుకుంటున్నారని, వారికి ఉపాధ్యాయులు సురాజ్య స్ఫూర్తిని అందించాలని అన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు సోలిపేట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామ పట్టణ స్థాయిలో మంచి వసతులు, అవినీతిలేని పాలన స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేసుకోవడం ద్వారా సాధించవచ్చని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే జివి ఆంజనేయులు మాట్లాడుతూ పాలనతీరు మెరుగుపడాలన్నా, అవినీతిని అదుపు చేయాలన్నా ప్రజాచైతన్యం అవసరమని అన్నారు. పలువురు న్యాయవాదులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ సురాజ్య ఉద్యమానికి తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పిజె లూకా, ఎంఎన్ ప్రసాద్, పి.సైదారావు, ఎలీషాబాబు, కె. నాగేశ్వరరావు, వై సత్యనారాయణ, డాక్టర్ గోగినేని సాంబశివరావు, దస్తగిరి, టి. వెంకట్, చుండూరి వెంకటేశ్వర్లు, బండి కోటయ్య, సివి కృష్ణయ్య, బిఎ సత్తార్, అప్పరాజు, నాగేశ్వరరావు, ఎ రమేష్, చంద్రజిత్ యాదవ్, కవి కరిముల్లా, శ్రీనివాసరావు, సంగీరావు, శ్రీధర్ ప్రసాద్, భవానీ శంకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**వినుకొండ రౌండ్‌టేబుల్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆంజనేయులు,
మాజీ ఎంపి సోలిపేట రామచంద్రారెడ్డి, తదితరులు

# సుపరిపాలన మన పౌర హక్కు

## లోక్‌సత్తా నాయకులు బండారు రామ్మోహన్‌రావు

ఓటువేసేది ప్రజలు, పన్నులు కట్టేది ప్రజలు. సుపరిపాలన పౌరహక్కని, దీనిని సురాజ్య ఉద్యమం ద్వారా సాధించుకోవాలని లోక్‌సత్తా రాష్ట్ర నాయకులు బండారు రామ్మోహన్‌రావు అన్నారు. గుంతకల్లు ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్‌లో జరిగిన సురాజ్య రౌండ్‌టేబుల్ లోక్‌సత్తా పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు, పౌరసమాజంలోని ప్రముఖులు పాల్గొని తమ తమ సందేశాలిచ్చారు. లోక్‌సత్తా రాష్ట్ర నాయకులు ఓంకార్ సురాజ్య ఉద్యమ లక్ష్యాలను వివరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వన్నూరప్ప పట్టణ బిజెపి నాయకులు కె.శేకన్న, దళిత మోర్చ నాయకులు రామాంజనేయులు, హ్యాండ్స్ సంస్థనాయకులు సురేస్, ఎఐటియుసి నాయకులు వీరభద్ర, సిపిఐ తరుపున మక్బుల్, ఎఐవైఎఫ్ నాయకులు ఎస్ ఎండి గౌస్, లయన్స్ క్లబ్ నాయకులు గోపాలక్రిష్ణ జెవివి నాయకులు హరిప్రసాద్, బిఎస్‌పి నాయకులు శ్రీనివాసరాజు, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ దేవేంద్రప్ప, తదితరులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

**గుంతకల్లు**




### సురాజ్య ఉద్యమ కమిటీ

గౌరవాధ్యక్షులుగా జి.దేవేంద్రప్ప, అధ్యక్షులుగా ఎన్.సి.లక్ష్మినారాయణ, కన్వీనర్‌గా మహమ్మద్ గౌస్, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శిగా హరి ప్రసాద్ యాదవ్, సహాయ కార్యదర్శిగా క్రిష్ణమూర్తి, కోశాధికారి ఎస్.రామ్మోహన్

# 'స్థానికం' బలోపేతంతోనే సురాజ్యం

## డా॥ జయప్రకాష్ నారాయణ్ పిలుపు



- ఎన్నికలను డబ్బు శాసించే పరిస్థితి మారాలి
- దామాషా పద్ధతిలో ఎన్నికలు జరగాలి
- అవినీతి నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలి
- అందుకే సురాజ్య ఉద్యమం

## విజయవాడలో రౌండ్‌టేబుల్

దేశంలో స్థానిక సంస్థలు బలోపేతమైనప్పుడే స్వరాజ్యంలో సురాజ్యం సాధ్యమవుతుందని సురాజ్య ఉద్యమ కమిటీ రాష్ట్ర కన్వీనర్ జయప్రకాష్‌నారాయణ్ అన్నారు. 'సురాజ్య ఉద్యమం'లో భాగంగా రౌండ్‌టేబుల్ సమావేశం నగరంలోని ఐఎంఏ హాల్‌లో జరిగింది.

ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, నగర ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొని ప్రసంగించారు. దేశంలో డబ్బు ఖర్చు పెడితే గానీ గెలవలేమని, శాసనసభ ఎన్నికల్లో కనీసం ఐదారు కోట్లు ఖర్చు చేయాలని నేతలు చెబుతున్నారని జయప్రకాష్ నారాయణ చెప్పారు. ఈ విధమైన పరిస్థితుల్లో మార్పు రావాలన్నారు. రాష్ట్ర బడ్జెట్ ప్రతి పౌరుడికి తలసరి రూ॥15 వేలు ఖర్చు చేస్తోందన్నారు. అయితే దానిని నేరుగా స్థానిక సంస్థలకు కేటాయించి అక్కడి అవసరాలకు ఖర్చు చేసే విధానం అమలులోకి రావాలన్నారు. జాతీయ స్థాయిలో అవినీతి వ్యతిరేకంగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని, సమర్థులు, నిజాయితీపరులు రాజకీయాల్లోకి వచ్చి మార్పుకు శ్రీకారం చుట్టాలని సూచించారు. దేశంలో దామాషా పద్ధతిలో ఎన్నికలు జరగాలన్నారు.

ఈ అంశాలు ప్రాతిపదికగా 'సురాజ్య ఉద్యమాన్ని' నిర్వహిస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా జరుగుతున్న ఈ ఉద్యమం మొదటి దశ డిసెంబర్ వరకూ కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు తదితర వర్గాలను కులపుకుని తమ ఉద్యమంలో భాగస్వాములను చేస్తామన్నారు.

మాజీ ఎంపీ ఎస్.రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ స్వరాజ్యం వచ్చినా ఇంకా సురాజ్యం రాలేదన్నారు. బ్రిటీష్ పాలన వ్యవస్థ నుంచి భారతీయ ఉద్యోగవర్గాల్లో ఇంకా మార్పు రాలేదన్నారు. పత్రికల్లో కనపించే కుంభకోణాలను పక్కన పెడితే గ్రామాల్లో ప్రతి చిన్న ప్రభుత్వ సేవకు అవినీతి లేకుండా పని జరగడం లేదన్నారు. వీటిపై స్థానిక ప్రజానీకం చైతన్యవంతమవ్వాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎం.పీ చెన్నుపాటి విద్య, మాజీ ఎమ్మెల్యే కె.సుబ్బరాజు, సీపీఎం నగర కార్యదర్శి సిహెచ్.బాబూరావు ప్రసంగించారు. నగర ప్రముఖులు అండవల్లి సత్యనారాయణ, ఎంపీ దాసు, జంపా కృష్ణకిషోర్, నారాయణ ప్రసాద్, కర్నాటి లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొనగా లోక్‌సత్తా నేతలు కామినేని పట్టాభిరామయ్య, చెన్నుపాటి వజీర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కోటిమందికి సురాజ్య చైతన్యం - జేపీ




క్షణాల్లో సమాజాన్ని మార్చాలనుకోవడం పొరపాటని, సురాజ్య సాధనకు ఓర్పు కావాలని లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 13న గుంటూరులో జరిగిన సురాజ్య ఉద్యమ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సురాజ్య ఉద్యమంలో తొలిదశలో రైతులు, మహిళలు, విద్యార్థులు ముందుకొచ్చారని, రానురాను కోటి మందితో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ ఛార్టర్‌లు ఏర్పాటుచేసి, అన్నీ సేవలకు గడువు విధించాలని కోరారు. గడువులోపు పనులు చేయకపోతే జరిమానా విధించేలా పౌరసేవల హక్కు చట్టం తేవాలనేది తమ మొదటి డిమాండ్ అని చెప్పారు. గ్రామాలు, వార్డుల్లో పారిశుద్ధ్యం, రోడ్లు, మంచి నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను కల్పించుకునేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో తలసరి 10 శాతం నిధులు కేటాయించాలనేది రెండో డిమాండని చెప్పారు. అవినీతి నిర్మూలన కోసం బలమైన యంత్రాగం ఏర్పాటుచేసి అవినీతిపరుల ఆస్తులను జప్తుచేయాలనేది మూడో డిమాండ్‌గా తెలిపారు. ఎన్నికల వ్యవస్థలో మార్పురావాలని, థామాషా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి రాష్ట్రంలో పార్టీలకు వచ్చిన ఓట్లు ఆధారంగా ఎన్నో సీట్లో నిర్ణయించాలని నాలుగో డిమాండ్‌గా కోరారు. ఈ అంశాలను పకడ్బందీగా నెరవేరిస్తే సురాజ్యం లభిస్తుందన్నారు. డబ్బుతో రాజకీయాలు చేయడం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, తర్వాత నాయకులు ఆమెను అనుసరిస్తున్నారని విమర్శించారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రులు డాక్టర్ మాకినేని పెదరత్తయ్య, డాక్టర్ శనక్కాయల అరుణ, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి దూళిపాళ్ళ రమాదేవి, కృపారావు, బ్రహ్మయ్య, రామచంద్రారెడ్డి, కళ్ళం హరినాథరెడ్డి, రంగరాజు, వినయ్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుపరిపాలనతోనే సురాజ్యం : జేపీ



## విశాఖపట్టణంలో రౌండ్‌టేబుల్

సురాజ్య ఉద్యమం ద్వారా అవినీతిపై ప్రజల్లో చైతన్యం తీసుకురానున్నట్టు రాష్ట్ర సురాజ్య ఉద్యమం కన్వీనర్ డాక్టర్ జయప్రకాష్‌నారాయణ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. లోక్‌సత్తా హోటల్ దసపల్లాలో నిర్వహించిన సురాజ్య ఉద్యమం రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. డబ్బుతో ఓట్లు కొని అధికారంలోనికి రావాలని అన్ని రాజకీయపార్టీలు ఎజెండా పెట్టుకున్నాయన్నారు.



సురాజ్య ఉద్యమం ద్వారా ప్రజలను చైతన్యం చేసి, అవినీతి పరులు అందలం ఎక్కితే సమాజానికి వచ్చే నష్టాన్ని వారికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

రూషికొండ ఐటీ పార్క్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నరేష్‌కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అధికారులలో నిజాయితీ పరులను సత్కరించాలని అన్నారు. అత్యంత అవినీతిపరులైన అధికారులపై ఉద్యమించాలన్నారు. బీజేపీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కుంభంపాటి హరిబాబు మాట్లాడుతూ, అధికార వికేంద్రీకరణ ద్వారా స్థానిక సంస్థలకు పూర్తి అధికారాలు ఇస్తే పట్టణాలు, పల్లెలు బాగుపడతాయన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు, బీజేపీ సీనియర్ నాయకులు పీవీ చలపతిరావు, టీడీపి జిల్లా అధ్యక్షులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, సినీనటుడు కళ్ళు చిదంబరం, ప్రజాగాయకుడు వంగపండు ప్రసాదరావు, లోక్‌సత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబ్జీ, జిల్లా అధ్యక్షుడు కుమార్, పీపుల్స్‌ఫర్ ఇండియా ఉపాధ్యక్షుడు బీఎల్‌నారాయణ, బీజేపీ నగర కమిటీ అధ్యక్షుడు ఎం.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పౌరసమాజం స్పందిస్తేనే సురాజ్యం

**డా॥ రావు చెలికాని** అధ్యక్షులు, యునైటెడ్ ఫోరమ్ ఫర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్



లోక్‌సత్తా సురాజ్య ఉద్యమ సంస్థ, ఆధ్వర్యంలో సెప్టెంబర్9న సురాజ్య ఉద్యమ రౌండ్‌టేబుల్ సమావేశం వివేకానందనగర్ కాలనీలోని వద్దేపల్లి కమలమ్మ సీనియర్ సిటిజన్స్ భవనంలో జరిగింది. రాష్ట్ర సురాజ్య ఉద్యమ కమిటీ సభ్యులు డా॥ రావు చెలికాని మాట్లాడుతూ పౌర సమాజం స్పందిస్తేనే సురాజ్య సాధ్యమని అన్నారు. డి.వి.వి.ఎస్.వర్మ మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణ, పౌరసేవల హక్కు చట్టం దామాషా పద్ధతి ఎన్నికలు బలమైన స్వతంత్ర లోకాయుక్త నిర్మాణం కోసం కృషి చేయాల్సిన అవసరాలను వివరించారు. వివేకానందనగర్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్లలో తాగునీరు, రోడ్లు వంటి సమస్యలపై మాట్లాడారు. వీటి పరిష్కారం కోసం జేఎన్‌టీయూ రవాణా విభాగం ప్రొఫెసర్ లక్ష్మణరావు, జల వనరుల సంరక్షణ నిపుణుడు విజయసారధి ఆధ్వర్యంలో కాలనీ వాసులతో సమస్యల పరిష్కారం కోసం ఓ కమిటీల ఎంపిక చేశారు. ఈ కమిటీల ద్వారా ప్రజల హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో లోక్‌సత్తా డివిజన్ల నేతలు వెలగ శ్రీనివాసరావు, కాశ్యప్, నాగరాజు, సందీప్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి**
**వివేకానందనగర్**

# స్వరాజ్యం వచ్చినా సురాజ్యం రాలేదు

**లోక్‌సత్తా నాయకులు డి.వి.వి.యస్. వర్మ**




దేశానికి స్వరాజ్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికి సురాజ్యం రాలేదని లోక్‌సత్తా నేత డి.వి.వి.ఎస్.వర్మ అన్నారు. లోక్‌సత్తా ఆధ్వర్యంలో 'సుపరిపాలన కోసం సురాజ్యం కోసం' అనే అంశంపై కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశంలో వర్మ మాట్లాడుతూ సురాజ్యం రావాలంటే ప్రజలను జాగృతం చెయ్యాలన్నారు. దేశ రాజకీయ వ్యవస్థ డబ్బు సంచులు, కులమతాల చుట్టూ తిరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిలో మార్పు తీసుకరావాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వాలు సైతం ఓటు బ్యాంక్‌ను సంపాదించు కునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పారు. లోక్‌సత్తా ప్రధాన కార్యదర్శి కటారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ దేశంలో పేదరిక నిర్మూలన, అందరికి విద్య అందాలంటే సుపరిపాలనతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలనీ సమాఖ్య అధ్యక్షులు వి.బి.జె.రావు, ధర్మపురి క్షేత్రం ట్రస్టీ సత్యవాణి, లోక్‌సత్తా శేరిలింగంపల్లి అధ్యక్షులు వి.సురేందర్, హాఫీజ్‌పేట డివిజన్ అధ్యక్షులు బొల్లం రవి తదితరులు పాల్గొన్నారు.

**మాదాపూర్‌లో రౌండ్‌టేబుల్**

# యువతలో ప్రశ్నించే తత్వం పెరగాలి : జేపీ









## విజయనగరంలో రౌండ్‌టేబుల్

విజయనగరంలో సురాజ్య ఉద్యమ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ జయప్రకాష్‌నారాయణ్‌కు విద్యార్థులు జాతీయ జెండాలు చేతపట్టి స్వాగతం పలికారు. మెసానిక్ టెంపుల్ జాతీయ జెండా అవిష్కరించి దివంగత వీవీజీ విగ్రహానికి పూలమాలంకరణ చేసి నివాళులు అర్పించారు. విద్యావంతులు, మేధావులు, రాజకీయవేత్తలు, యువత, విద్యార్థులతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జయప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ ఏ చిన్న పని కూడా జరగని ప్రస్తుత ఈ వ్యవస్థలో ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరిలో తప్పనిసరన్నారు. అధికారాన్ని కేంద్రీకరించకుండా అందరికీ భాగస్వామ్యం కల్పించాలన్నారు. మంచివాళ్లు రాజకీయానికి పనికిరారన్న ఆలోచనకు దూరం కావాలన్నారు. దామాషా ఎన్నికల విధానం రావాలన్నారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థ బూజు దులిపే శక్తి కేవలం యువత, విద్యార్థులకే ఉందన్నారు. సమాజంలో దురాచారాలను పారద్రోలటానికే ఆనాడే గురుజాడ కన్యాశుల్కం రాశారన్నారు. లోక్‌సత్తా నాయకులు భీశెట్టి బాబ్జీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వాతంత్ర్య సమరయోధులు పసుమర్తి సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే కోళ్ల అప్పలనాయుడు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉద్యమానికి అందరూ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# రాయదుర్గంలో సురాజ్యం రౌండ్‌టేబుల్

## వివిధ పార్టీలు, ప్రజాసంఘాలతో రౌండ్‌టేబుల్


సుపరిపాలనతో ప్రజలకు స్వతంత్రజీవనం కోసం లోక్‌సత్తా సురాజ్య ఉద్యమాన్ని చేపట్టినట్లు లోక్‌సత్తా రాష్ట్ర నాయకులు బండారు రామ్మోహన్ తెలిపారు. స్థానిక అర్‌అండ్‌వీ అతిథి గృహంలో రాజకీయపార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, న్యాయవాదులతో సురాజ్య రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు రామ్మోహన్ రావు మాట్లాడుతూ నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి కోసం ప్రజలు చైతన్యవంతులు కావాలని, ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారానికి బలమైన స్థానిక ప్రభుత్వాలు అవసరమన్నారు. అవినీతిపరుల భరతం పట్టే లోకాయుక్త చట్టం అమలు చేయాలని కోరారు. డబ్బు, మద్యంతో సంబంధంలేని ఎన్నికల వ్యవస్థ రావాలన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్‌గౌని ఉపేంద్రరెడ్డి మాట్లాడుతూ వ్యవస్థలో మార్పురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పారాళ్లు శ్రీనివాసులు, వరదా సదానంద, ఎన్టీ సిద్దప్ప, రఘురామ్, పద్మజ, టీడీపీ నాయకులు నాగరాజు, ప్రజాప్రగతి పరిరక్షణ సంఘం గౌరవాధ్యక్షులు సంజీవరెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మారెడ్డి, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, న్యాయవాది హరికృష్ణ ఏఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షుడు గోవర్ధన్, లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనాథ్, కార్యదర్శి వన్నూరప్ప, మహిళా సత్తా జిల్లా అధ్యక్షురాలు సరస్వతి, లోక్‌సత్తా నాయకులు బాబు, కార్యదర్శి అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బండారు రామ్మోహన్‌రావు

## పూలకుంటలో 'సురాజ్యం' ప్రచారం




మంచి వసతుల కోసం స్థానిక ప్రభుత్వాలను సురాజ్య ఉద్యమం ద్వారా సాధించుకోవాలని పూలకుంట గ్రామంలో జరిగిన ప్రచార సమావేశంలో లోక్‌సత్తా నాయకులు బి.బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు ఎస్.కె.అబ్దుల్లా, తిప్పేస్వామి, నాగరాజు, వన్నూరుస్వామి, లోకేష్, గ్రామీణ ప్రజలు పాల్గొన్నారు.

## సురాజ్యంలో విద్యార్థులు పాత్ర



### వినుకొండ

పట్టణంలోని శ్రీ వాణి జూనియర్ కాలేజి ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు సురాజ్య ఉద్యమ అవశ్యకత పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజి డైరెక్టర్ కె. రమేష్ మాట్లాడుతూ దేశసంపద దోపిడీకి గురవుతుందని, దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. అవినీతిలేని పౌర సమాజ స్థాపన విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ జె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, జి.శ్రీనివాసరావు, రామకృష్ణ వెంకినాయుడు, నారాయణరెడ్డి, చెన్నయ్య, అధ్యాపకులు, సురాజ్య ఉద్యమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణాలలో సురాజ్య ఉద్యమ నగార



## స్వాహా రాజ్యం కూలుద్దాం... సురాజ్యం నిర్మిద్దాం...

స్థానిక అంబేద్కర్ భవనం ముందు ఆవరణలో "సురాజ్య ఉద్యమ" సమన్వయ కమిటీ ఎన్.జి.శంకర్, ఎ.ఆర్.కె. డేవిడ్ సంయుక్తంగా నిర్వహించిన సమావేశం నందు జన విజ్ఞాన వేదిక, జనచైతన్య సంఘం, సమాచార హక్కు ఐక్యవేదిక, అఖిలభారత యువజన సమాఖ్య, తెలుగు బాషా వికాస ఉద్యమం, ప్రజాపౌర వేదినీ, సీనియర్ సిటిజన్ ఫోరం, మహిళాసత్తా, ఎన్.జి.ఓ సంఘం, మరియు పురప్రముఖులు, విశ్రాంత ఉద్యోగస్తులు, పరమేశ్వర ఎడ్యుకేషన్ సొసైటి వారు మరియు ప్రజాసంఘాల నాయకులు అందరూ కలసి సురాజ్య ఉద్యమాన్ని నిర్వహించాలని ప్రతిజ్ఞ చేసారు. ఈ ఉద్యమం సురాజ్య ఉద్యమం నిర్వహణకు పట్టణ కమిటీ ఏర్పాటయింది. రాష్ట్ర కార్యదర్శి కె.ఓంకార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.




కర్నూలులో రౌండ్‌టేబుల్

**సురాజ్య ఉద్యమ కార్యచరణకమిటీ :**

1. గౌరవ అధ్యక్షులు శ్రీ బి.ఎన్.చెట్టి, సీనియర్ సిటిజన్ ఫోరం.
2. అధ్యక్షులు శ్రీ ఎమ్. రామకృష్ణారెడ్డి వ్యవసాయచైతన్య సంఘం.
3. ఉపాధ్యక్షులు శ్రీ రత్నారెడ్డి, గోవిందరావు, అనిల్‌కుమార్, రాజ్యలక్ష్మీ, సోమశంకరయ్య, వేమారెడ్డి.
4. జిల్లా సమన్వయ కర్త ఎన్.జి.శంకర్. 5. జిల్లా కార్యదర్శి ఎ.ఆర్.కె.డేవిడ్. జిల్లా సహాయకార్యదర్శి శేషగిరి.

**ఉద్యమ కార్యవర్గ సభ్యులు :** 1.జయన్న (సమాచార హక్కు పరిరక్షణ జిల్లా కార్యదర్శి) 2. షేక్‌షావలి (Jvv) 3. పి. రామకృష్ణారెడ్డి (Aiyf) 4.శివనాగిరెడ్డి (జనవిజ్ఞాన వేదిక) 5. ఎమ్. మల్లీకార్జున (పౌరవేదిక) 6. శ్యామసుందర్‌రెడ్డి (పౌరవేదిక) 7. అయూబ్ (యువత)

**జిల్లా సలహా కమిటీ :** 1. తెలుగు భాషాసంఘం అధ్యక్షులు శ్రీ జె.యస్.ఆర్.కె.శర్మ. 2. హీరాలాల్ సభ్యుల సమక్షమున ఎన్నుకోవడం జరిగింది. సురాజ్య ఉద్యమం తదుపరి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఈ కమిటీ సమక్షంలో జరుగును.

# సుపరిపాలనే సురాజ్య ఉద్యమ లక్ష్యం



## శ్రీకాకుళం

**పటిష్ట లోక్‌పాల్ బిల్లుతోనే అవినీతి అంతం'**

పటిష్ట లోక్‌పాల్ బిల్లుతోనే అవినీతిని అంత మొందించగలమని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.పోలినాయుడు అన్నారు. 'సురాజ్య' ఉద్యమాన్ని చేపట్టిన సందర్భంగా శ్రీకాకుళం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో లోకాయుక్త, జిల్లాల్లో అంబుడ్స్‌మెన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు బరాటం కామేశ్వరరావు మాట్లాడుతూ అవినీతి అంతానికి సురాజ్య పోరాటం కొనసాగాలని, ఇందులో అందరూ పాల్గొనాలని కోరారు. మహాత్ముడు ఆశించిన సురాజ్యం రావాలన్నారు. ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి మాట్లాడుతూ సురాజ్య ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లేందుకు అందరూ సహకరించాలన్నారు. ప్రధాన ఆదినారాయణ మాట్లాడుతూ అందరూ కలిసి పోరాడితేనే అవినీతిని అంతమొందించ్ గలమని చెప్పారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బి.మోహనరావు మాట్లాడుతూ ఈ ఉద్యమానికి యువత నాయకత్వం వహించాలన్నారు. అంతకుముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి సురాజ్య ఉద్యమ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో యువసత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాది రాంబాబు, లోక్‌సత్తా ఉద్యమ కన్వీనర్ బి.సుర్యారావు, ఓంశాంతి ప్రతినిధి కె.ఎల్.నాయుడు, సంఘ సేవకుడు కె.వెంకట్రావు, విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు ఎం.ఫ్రెడరిక్, గార నారాయణరావు, వి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

---

# అవినీతి అంతమే సురాజ్య ఉద్యమ లక్ష్యం

## ఆమదాలవలసలో రౌండ్‌టేబుల్

అవినీతి అంతమే సురాజ్య ఉద్యమ లక్ష్యమని లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు కె.పోలినాయుడు అన్నారు. స్థానిక ఎస్ఎస్ఎన్ కల్యాణ మండపంలో ఆమదాలవలస సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు జె.జె.మోహనరావు ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రోటరీక్లబ్ సభ్యులు ఏర్పాటుచేసిన సురాజ్య ఉద్యమం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం సమాజమంతా అవినీతి కూపంలో కూరుకుపోయిందని, భవిష్యత్తు తరాలకోసం సురాజ్య ఉద్యమం ద్వారా పోరాటాలు సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు జె.జె.మోహనరావు మాట్లాడుతూ ప్రస్తుత పాలనలో అధికారులు, ప్రజాప్రతినిధులు దండుకోవడమే తప్పా ప్రజల సమస్యలు పట్టించుకునేవారే కరువయ్యారని ఆయన విమర్శించారు. సూర్య, మవిస స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు రమణమూర్తి, సన్యాన ప్పారావు మాట్లాడుతూ సమాజాభివృద్ధి ఒకరివల్ల కాదని అందరూ సహకరిస్తేనే సాధ్యమవుతుందన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డేపల్లి మోహనరావు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులే అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కింతలి చంద్రరావు, లోక్‌సత్తా నియోజక వర్గ కన్వీనర్ తమ్మినేని అన్నంనాయుడు, లోక్‌సత్తా పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, యూటిఎఫ్

# సురాజ్యం కోసం యువత నడుం బిగించాలి

చెన్నూర్

సురాజ్యం కోసం యువత నడుం బిగించాల్సిన అవసరం ఆసన్నమైందని లోక్‌సత్తా మహిళా విభాగం తూర్పు జిల్లా అధ్యక్షురాలు మేకల సరోజ అన్నారు. న్యూలయోల పాఠశాలలో జరిగిన సురాజ్య ఉద్యమ సమావేశంలో రిటైర్డ్ ఎస్టీవో కోర్రాళ్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో విద్యా, ఉద్యోగం, ఉపాధి పేరుతో పాలకులు ప్రజలను దోపిడీకి గురిచేస్తున్నారని ఆరోపించారు. చర్చావేదికలో విశ్రాంత ఉపాధ్యాయులు మార్కాపురం వెంకయ్య, పుష్పాల లచ్చయ్య, సింగరేణి కార్మికుడు రాజారాం, బీజేపి నాయకులు కొండపాక చారి, టీఆర్ఎస్ నాయకులు చల్లా రాంరెడ్డి, కోటపల్లి



జేఏసీ మండల కన్వీనర్ కామబాపు, యువసత్తా జిల్లా అధ్యక్షుడు బండారి శ్రీనివాస్, మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు, మద్యం ఇచ్చే సంస్కృతి మారాలి

మంచిర్యాల

అవినీతి మూలాలు రాజకీయాల్లో ఉంటున్నాయని, ఓటుకు నోటు, మద్యం ఇచ్చే సంస్కృతి సమాజంలో మారాలని సురాజ్య రాష్ట్ర ఉద్యమనేత బండారు రామ్మోహన్‌రావు అన్నారు. ఆగస్టు28న మంచిర్యాల పట్టణంలోని సితార ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సురాజ్య రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ఓట్లతో ప్రభుత్వాలు ఏర్పాటు అవుతున్నాయని మనం కట్టే పన్నులతో ప్రభుత్వాన్ని నడుపుతున్న నాయకులు ప్రజలకు మాత్రం మంచి పాలనను అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. లోక్‌సత్తా జిల్లా అధ్యక్షురాలు మేకల సరోజదేవి మాట్లాడుతూ ప్రజలు ఏ పనిచేసుకోవాలన్నా లంచాల కోరల్లో చిక్కుకొని అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం



పట్టణ సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. సమన్వయకర్తగా సరోజ, గౌరవాధ్యక్షుడిగా ఎంఏగఫార్, అధ్యక్షుడిగా కేవీ ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా రాజేశం, ఉపాధ్యక్షుడిగా అంజి, అసాది సుధాకర్, కోశాధికారిగా కుమార్, మధు, రావుల లక్ష్మణ్‌బాబు ఈ కమిటీని ఎన్నుకున్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవంలో సురాజ్యం

విజయవాడ

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ విజయవాడ లోక్‌సత్తాల సంయుక్త ఆధ్వర్యంలో స్వాహారాజ్యం కాదు సురాజ్యనా పౌరహక్కు అన్న నినాదాన్ని ఉపాధ్యాయులుగా జాతిని మీరు ఏ విధంగా జాగృతం చేస్తారన్న అంశంపై ఉపాధ్యాయులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సెప్టెంబర్ 5వ తేదీన స్థానిక ఐడియల్ పబ్లిక్ స్కూల్ డైరక్టర్ వి. సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సభలో దుర్గాతేజ (లయన్స్ క్లబ్) లోక్‌సత్తా మహిళానేతలు పి. సరళకుమారి, వి. శ్రీదేవి, కె. రాధ, కనకవల్లి, పద్మావతి, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు కె. పద్మావతి, వరలక్ష్మి, సాయుధ, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.



# సుపరిపాలన కోసం సురాజ్య ఉద్యమం



## సిద్ధిపేట

స్వరాజ్యం చాలదు - సురాజ్యం కావాలి అనే నినాదంతో అవినీతిరహిత సుపరిపాలన కోసం, ప్రజలకు హక్కుగా ప్రభుత్వ సేవలందించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త సురాజ్య ఉద్యమం సిద్దిపేటలో ప్రారంభమైందని సురాజ్య ఉద్యమ రాష్ట్ర నేత బండారు రామ్మోహన్‌రావు అన్నారు. స్థానిక ఎన్‌జిఓ భవన్‌లో సురాజ్య ఉద్యమ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు.

అవినీతి మూలాలు రాజకీయాల్లో వున్నాయని ఓటుకు నోటు మద్యం పంచే ప్రజాప్రతినిధులు చేసే అవినీతి ప్రజలందరి మీద ప్రభావం చూపిస్తున్నాయని రామ్మోహన్ రావు అన్నారు. అవినీతి అంతం కావాలంటే ఎన్నికల సంస్కరణలు, రాజకీయ సంస్కరణలు, చట్టబద్ధంగా ప్రజలకు సేవలందించే ఏర్పాటు చేయలన్నారు. ఈ సమావేశంలో జిల్లా లోక్‌సత్తా ఉద్యమ సంస్థ అధ్యక్షులు కొర్తివాడ రాజేందర్, ఎ.లక్ష్మీనారాయణ, లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్‌తో పాటు ఎన్‌జిఓ భవన్ అధ్యక్షులు చక్రపాణి, రచయితలు చొప్పదండి సుధాకర్, అమ్మన రామచంద్రారెడ్డి, అయిత చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# కొత్త వ్యవస్థలతోనే సుపరిపాలన

### లోక్‌సత్తా నాయకులు వై.డి. రామారావు



ప్రజలకు మంచి పాలన అందించా లంటే అన్ని వ్యవస్థలను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, దానికి కీలకమైన నాలుగు అంశాలపై సురాజ్య ఉద్యమం ప్రారంభమైందని లోకసత్తా నాయకులు వై.డి. రామారావు అన్నారు. పౌరసేవల హక్కు చట్టాన్ని తీసుకువచ్చి సకాలంలో లంచాలు లేకుండా ప్రభుత్వ సేవలు అందించాలని, అవినీతిని నిర్మూలించడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. దామాషా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్నారు. పరిపాలనను పూర్తిగా వికేంద్రీకరించి గ్రామ స్థాయికి తీసుకురావాలన్నారు. అక్టోబర్ రెండో తేది నుంచి కోటి మందికి స్వరాజ్య ఉద్యమ సందేశాన్ని చేరవేయాలని కార్యక్రమాలు రూపొంది స్తున్నామన్నారు.

## నర్సీపట్నంలో రౌండ్‌టేబుల్

లోక్‌సత్తా నర్సీపట్నం నియోజక వర్గం నాయకులు తవ్వా చిరంజీవిరావు ఆధ్వర్యంలో చేపట్టని ఈ సమావేశంలో యువసత్తా రాష్ట్ర అధ్యక్షుడు శివాజీరాజు, సి.హెచ్.శ్రీనివాసరావు, అర్బన్ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### అన్ని పార్టీలు ఉద్యమానికి సహకరించాలి

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న తెదేపా మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అవినీతిని తరిమికొట్టేందుకు అన్ని రాజకీయ పార్టీలు సురాజ్య ఉద్యమానికి సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు బోళెం నర్సింహమూర్తి, మీసాల సత్యనారాయణ, పీలా వెంకట లక్ష్మి, బేతిరెడ్డి విజయ్‌కుమార్‌లు, భాజపా నేతలు డాక్టరు రామచంద్రరాజు, కోట్ని రామస్వామినాయుడు, సీపీఎంకు చెందిన డి.సత్తిబాబు, సీపీఐకు చెందిన రుత్తల పెద్దబుజ్జిలు తదితరులు కూడా ఈ స్వురాజ్య ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

# పట్టణాలలో సురాజ్యం రౌండ్‌టేబుల్స్

## సెప్టెంబర్ 16 వరకు జరిగినవి

**శ్రీకాకుళం జిల్లా :**

1. శ్రీకాకుళం – ఆగస్టు 9
2. ఆముదాలవలస – ఆగస్టు 11

**విజయనగరం జిల్లా**

3. విజయనగరం – సెప్టెంబర్ 12

**విశాఖజిల్లా**

4. విశాఖపట్నం – సెప్టెంబర్ 12
5. నర్సీపట్నం – సెప్టెంబర్ 14

**తూర్పుగోదావరి**

6. కాకినాడ – ఆగస్టు 11
7. రాజమండ్రి – సెప్టెంబర్ 16
8. రామచంద్రాపురం – ఆగస్టు 20
9. అమలాపురం – ఆగస్టు 27

**కృష్ణాజిల్లా**

10. విజయవాడ – సెప్టెంబర్ 13

**గుంటూరుజిల్లా**

11. తెనాలి – సెప్టెంబర్ 2
12. వినుకొండ – సెప్టెంబర్ 2
13. గుంటూరు – సెప్టెంబర్ 13
14. చిలకలూరిపేట – సెప్టెంబర్ 16
15. నర్సారావుపేట – సెప్టెంబర్ 16

**ప్రకాశంజిల్లా**

16. ఒంగోలు – సెప్టెంబర్ 9
17. చీరాల – సెప్టెంబర్ 16

**నెల్లూరుజిల్లా**

18. నెల్లూరు – సెప్టెంబర్ 9

**కడపజిల్లా**

19. కడప – సెప్టెంబర్ 16

**అనంతపురం జిల్లా**

20. రాయదుర్గం – సెప్టెంబర్ 2
21. గుంతకల్లు – సెప్టెంబర్ 8
22. ధర్మవరం – సెప్టెంబర్ 15
23. అనంతపురం – సెప్టెంబర్ 16

**కర్నూలుజిల్లా**

24. కర్నూలు – ఆగస్టు 23
25. పత్తికొండ – సెప్టెంబర్ 9
26. బనగానపల్లి – సెప్టెంబర్ 15

**నల్గొండజిల్లా**

27. మిర్యాలగూడ – ఆగస్టు 15

**కరీంనగర్‌జిల్లా**

28. కరీంనగర్ – ఆగస్టు 9

**అదిలాబాద్‌జిల్లా**

29. మంచిర్యాల – ఆగస్టు 28
30. బెల్లంపల్లి – సెప్టెంబర్ 10

**హైదరాబాద్**

31. శేర్‌లింగంపల్లి – ఆగస్టు 19
32. ఖుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 2
33. కార్వాన్ – సెప్టెంబర్ 2
34. హాఫీజ్‌పేట్ – సెప్టెంబర్ 9
35. వివేకానందనగర్ – సెప్టెంబర్ 9
36. కాప్రా – సెప్టెంబర్ 9
37. హయత్‌నగర్ – సెప్టెంబర్ 9
38. మల్కాజ్‌గిరి – సెప్టెంబర్ 16